ఇజాలకందని ఔన్నత్యం మాతృత్వం

స్త్రీ చైతన్యాన్ని అక్షరాలలో రూపు కట్టించిందే స్త్రీవాద సాహిత్యం. తరతరాలుగా హేయమైన, దీనమైన స్థితిలో ఉన్న స్త్రీని ఆమె దృక్కోణం నుంచి పరిశీలించి రాస్తున్న కవిత్వం స్త్రీవాద కవిత్వం. స్త్రీవాద దృక్పథం అనేది కేవలం ఒక్క సాహిత్యానికి మాత్రమే పరిమితమైంది కాక స్త్రీ జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలకూ అనుభవాలకూ అద్దంపడుతూ ఉంటుంది. సమాజంలోని స్త్రీస్థాయినీ, ఆమె నిర్వహిస్తున్న పాత్రనూ పునఃసమీక్షించి తిరిగి ఆమె వ్యక్తిత్వానికి, ఉనికికి ఉన్నత స్థానాన్నికల్పిస్తూ ఒక క్రొత్త స్త్రీరూపాన్ని ఆవిష్కరించేందుకు ఈరకమైన సాహిత్యం ద్వారా ప్రయత్నం జరుగుతోంది. స్వాతంత్ర్యానంతర కాలంలో ముఖ్యంగా 1960 లో వెలువడిన సాహిత్యంలో సమాజంలోని సంప్రదాయకమైన స్త్రీస్థాయిని, పరిస్థితిని గురించి అతి తీవ్రంగా ప్రశ్నించిన వారున్నారు. గత రెండు దశాబ్దాలుగా వెలువడుతున్న కవిత్వంలో సామాజిక జీవితంలోని స్త్రీ స్థానం, శారీరకంగా మానసికంగా దోపిడీకి గురౌతున్న స్త్రీజాతి భవిష్యత్తును గురించి ఆందోళన కనబడుతోంది. పురుషాధిక్య సమాజంలో పురుషులు నిర్దేశించిన అనేక ధర్మసూత్రాలనూ, మూఢాచారాలను స్త్రీలు గుడ్డిగా అనుసరించడాన్ని నిర్ద్వంద్వంగా ఖండించడాన్ని కూడా గమనించవచ్చు.

కవయిత్రుల ఆవేశం తీవ్రస్థాయిలో ఉంటే ఉండవచ్చు గానీ, వాళ్ళ ఆవేదన అర్థం లేనిది అనేందుకు వీలులేదు. తరతరాలుగా పురుషుల దోపిడీకి గురైన మహిళలు ఎగరేసినబావుటాలు స్త్రీల సమస్యలపై స్త్రీలు గుప్పించిన భావాలు.

"పెళ్ళంటే పెద్ద శిక్షనీ,
మొగుడంటే స్వేచ్ఛా భక్షకుడనీ,
-మేం పాలిచ్చి పెంచిన జనంలో
సగమే
మమ్మల్ని విభజించి పాలిస్తూందన్న"

నగ్నసత్యాన్ని తన 'బందిపోట్లు' కవితలో వెల్లడి చేసింది సావిత్రి.

స్త్రీని వంటింటి కుందేలుగా మార్చిన వ్యవస్థ పట్ల అసంతృప్తిని వ్యక్తపరచి,

"మనపిల్లల కోసం
వంటరి వంటగదులను కూల్చేందుకు రండి" అని స్త్రీలలో చైతన్యస్ఫూర్తిని కల్గించడంలో సఫలీకృతురాలైంది విమల.

ఆగ్రహం అంతర్లీనంగా ఉన్న ఆర్ద్రత కవిత్వమంతటా నిండి "దీప్తావహ్నిరివార్చిషు" అన్న వాల్మీకి వాక్యంలా నిలువెల్లా దుఃఖం వేదన, ఆర్తితో, భగభగమండుతూ, ఆగ్రహంతో జ్వలిస్తూ

"పెంపుడు పిల్లే అయినా
గదిలో బంధిస్తే పీకేయదా గుడ్లు
అలాగే స్త్రీ అయినా" -హెచ్చరిస్తుంది

లా సుభద్రాదేవి. యుగయుగాలుగా అణగదొక్కిన సమాజాన్ని దహించాలనీ, అధికారానికీ, అహంకారానికీ తలవంచుతున్న ఆడపిల్లల సరసన నడచి వాళ్ళ ేత తలలెత్తించాలని ప్రబోధిస్తుంది.

"మరో చైతన్య స్రవంతికి ప్రతీకగా అభివర్ణించుకొని ఉప్పొంగే మహా ప్రభం నంలా విరుచుకుపడి సంఘపు దౌర్జన్యంపై తిరుగుబాటు చేయుదాం, తలలెత్తుదాం దగండి" అంటూ నారీ లోకానికి ఉద్యమాహ్వానాన్ని అందించింది జయప్రభ.

శతాబ్దాలుగా వివక్షకూ, దోపిడీకి గురైన ల స్థితిని గురించిన కఠోర సత్యాలను కటిస్తున్నారు కవయిత్రులు.

"పురుషుడి ప్రేమలో తడిసిన
తాజ్‌మహల్ రాళ్ళవెనుక
పద్నాలుగోప్రసూతి నరకాన
కన్నుమూసిన పురిటాలి ఆత్మ"ను

ర్శించుకోగలిగారు శ్రీమతి కొండేపూడి ర్మల తమ 'బాధాశప్తనది' కవితలో.

ఈ కోవలోనే ఘంటసాల నిర్మల, ల్పా, సావిత్రి, రేవతిదేవి, పాటిబండ్లరజని, వులపల్లి సునీత, వాణీరంగారావు, వీరంతా

మానసిక సమస్యలను, అడుగడుగునా అడ్డం పడుతున్న అన్యాయాలను, అవహేళనలను, అవమానాలను బయటకులాగి ప్రకటిస్తున్నారు. ఈ కవిత్వం స్త్రీలలో సమాజంలోని తమస్థానం పట్ల ఆలోచనలను రేకెత్తిస్తోంది.

అయితే స్థూలంగా అమెరికన్ ఫెమినిస్టు ఉద్యమానికి, ఇంకా ఫ్రెంచి,బ్రిటిష్ ఇతర యూరోపియన్ ఉద్యమాలకు,మన భారతీయ స్త్రీ ఉద్యమాలకూ హస్తి మశకాంతరం తేడా ఉంది. మన కుటుంబవ్యవస్థ, మనచుట్టూఉండే సమాజం, మనసంస్కృతీ, నాగరికతా మనల్ని, మన వ్యక్తిత్వాలనూ మనకు తెలియకుండానే తీర్చిదిద్దుతాయి. ప్రాచీనయుగంనుండే మనదేశంలో మాతృస్థానానికిచ్చిన గౌరవాన్ని వ్యక్తిగతంగా స్త్రీకి ఇచ్చి ఉండకపోవచ్చు. అయినంత మాత్రాన మన హైందవ సమాజ వ్యవస్థలోని అన్ని కుటుంబాలనూ 'కాన్సెంట్రేటెడ్ క్యాంప్స్'అనడం అంత సముచితంగా అన్పించదు. అమెరికాలో స్త్రీలకు ఉన్న సామాజిక స్థితిగతులు మనదేశంలో స్త్రీలకు లేవు. కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై పోవాలన్న పిలుపు పొయిట్రీలో మ్యానిఫెస్టో అవుతుంది తప్ప ఎప్పటికీ సంఘసంస్కరణ కానేరదు. మనదిఅభివృద్ధి చెందుతున్న దేశం. మనదేశంలోచాలా మంది స్త్రీలకు గానీ, పురుషులకుగానీ, తెల్లవారిలేస్తే ఎదురయ్యే సమస్య ఆకలి. దానికి లింగభేదం లేదు. తారతమ్యాలు లేవు. కుటుంబంలో స్త్రీలు, పురుషులు కలిసి శారీరకంగారోజంతా కష్టపడితేనే గానీ కడుపునిండే పరిస్థితి లేదు. గుప్పెడు అన్నంకోసం, ఒంటినిండా బట్టకోసం కనీసం కన్న కూతురైనా కడుపునిండా తినగలదనే ఆశతో కడుపున పుట్టినవాళ్ళను కాని దేశాలవాళ్ళకు, వాళ్ళతమకంటె ఎక్కువ వయసున్న వాళ్ళయినాసరే, గుండెరాయి చేసుకొని వాళ్ళకిచ్చి పెళ్ళిచేసే తల్లిదండ్రులున్న దేశం మనది. కడుపు నిండిన వాళ్ళూ, ఏ కష్టాలూ లేనివాళ్ళూ పెద్ద సమస్యగా రూపుకట్టించి ప్రకటిస్తున్న లైంగికత, సమాజంలో తమ స్థానం,మొదలైన వాటిని గురించి ఆలోచించడానికి జీవన సమరంలో నిమిషం తీరికలేని మనదేశపు పిచ్చితల్లులకి ఈనాడు కావలసింది ఆడవాళ్ళు గొప్పా, మగవాళ్ళు గొప్పా అన్న వివాదాలు కాదు. చేయూత. మొదట వాళ్ళ కాళ్ళమీదవాళ్ళునిలబడే విధంగా వాళ్ళని ప్రభావితం చెయ్యగల భావబలం రావాలి. మన సంస్కృతిలో వేళ్ళూనుకు పోయిన అధారపడే తత్వం స్త్రీలలో సమూలంగాతొలగాలి. అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు తమపై పురుషులు జరిపే అహంకారపూరిత చర్యలను సంఘశక్తితో

పద్ధతి ఇంకా కనుమరుగుకాలేదు. ఉన్నత వర్గాలకుచెందిన స్త్రీలకు ఆర్థికబలంతో తమ సమస్యలను పరిష్కరించుకునే సదుపాయం ఉంది. సమాజంలో అత్యధిక సంఖ్యాకులైన మధ్యతరగతి మహిళలు అడుగడుగునా అనేక సమస్యలతో బయటకు చెప్పుకునే ధైర్యంలేక, పరిష్కారాన్ని తమంత తాముదెతుక్కునే శక్తి లేకా, ఆత్మహత్యలకూ, హత్యలకూ బలి అవుతున్నారు. కుటుంబం విచ్ఛిన్నం కావటం కాదు వాళ్ళ కష్టాలకు పరిష్కారం. వాళ్ళలో ఆత్మవిశ్వాసం పెరిగేటందుకు దోహదం చేయగలగాలి.

హైందవ సంస్కృతిలో వివాహం పట్ల చాలా సున్నితమైన, పవిత్రమైన భావాలు నెలకొనిఉన్నాయి. వివాహజీవితం ఏ స్త్రీకైనా లోపభూయిష్టంగా కన్పించిన నాడు, తన వ్యక్తిత్వం మీద దెబ్బతీస్తున్నదనిపించిన నాడు "గుడిసెమీద దెబ్బకొట్టి" నిమ్నవర్గాల నీతిని స్ఫూర్తిగా తీసుకొని ఆ నరకం నుండి బయటకు వచ్చి తన కాళ్ళమీద తాను నిలబడి బ్రతకగలిగే ధైర్యాన్ని ఆడదానికి సమాజమూ, ప్రభుత్వాలూ కల్పించాలి.

'ది ఫియర్ ఆఫ్ ఫ్లైయింగ్'వంటి బూతు సాహిత్యం వ్రాసిన పాశ్చాత్య రచయిత్రి ఎరికాజాంగ్ 1994 ఫిబ్రవరి 6 వ తేదీ 'హిందూ' కి ఇచ్చిన ఇంటర్వ్యూలో

"60లలో, 70లలో సెక్స్‌పరంగా స్వేచ్ఛ ఉంటే స్త్రీల సమస్యలు ఎగిరిపోతాయని నమ్మాము. కానీ దాని ఫలితంగా మిగిలింది భయంకరమైన ఒంటరితనమే"అని ప్రకటించింది. -అంటే స్త్రీల లైంగిక స్వేచ్ఛ సమస్యలకు పరిష్కారం కాదని ఒప్పుకున్నట్లుగా.

"ఆ కాన్పులకు ఆకాశం చిలి పుష్పవర్షాలుకురిశాయన్నారు కానీ ఆ తల్లిమానం పాతబట్ట పిగిలినట్లు పిగులుతుందని చెప్పలేదేం/ ఆ పిల్లలు వెన్నముద్దలు, బొక్కుతారనీ, తరువాత వాళ్ళుకక్కుతారనీ, ఏరుగుతారనీ చెప్పరేం?"

సృష్టికి ప్రతిసృష్టి చేసే స్త్రీజాతి, అది పశువైనా, పక్షి అయినా, ఫెమినిజమే కాదు, ఏఇజమూ తెలియని ఒక ఆవుదూడ పుట్టిన వెంటనే స్పందించే తీరూ, పాలిచ్చే విధానమూ గమనిస్తే విజ్ఞత ఉన్నమనం యుగయుగాల మాతృత్వాన్ని అవహేళన చేయడం అనుచితంగా అన్పిస్తుంది. దెబ్బ తగిలిన ఏడాది పిల్లవాడు 'అమ్మా' "అని ఏడుస్తారు గానీ, 'నాన్నా'అని ఏడవడేం? పుట్టక మునుపు నుంచీ తల్లితో ఏర్పడిన మమతానుబంధాల ఫలితం అది. దీన్ని ఏ ఇజమూ నిర్వచించలేదు. ఇష్టానుసారం పిల్లల్ని కని బజార్లో వదిలితే వారి బాధ్యత ఎవరు స్వీకరిస్తారు? ఎవరు స్వీకరించాలన్న వివాదంలో కుటుంబంలోని ప్రేమానురాగాలకు నోచుకోని పిల్లలు అభద్రతా భావంతో అరాచకశక్తులుగా మారితే ఆ పతనానికి బాధ్యులెవరు? విదేశాలలో పెరిగిపోయిన విశృంఖలత ఫలితమే ఎయిడ్స్ వంటి ప్రత్యక్షనరకాలూ, మాదకద్రవ్యాల వాడకమూ, నేరప్రవృత్తి.

ఫెమినిస్టు ఉద్యమానికి ఆదిశక్తి వంటిదైన జెర్మయిన్ గ్రీర్ తన 'సెక్స్ అండ్ డెస్టినీ' అనే పుస్తకంలో "పెళ్ళి అంటే పిల్లలే కదా! పిల్లలు లేని కలయికకు అర్థం ఏమిటి? మహిళా ఉద్యమమూ, నా ఆలోచనా, నీవంటున్నది సరికాదు" అంటున్నా గర్భకోశమూ, గుండెకాయా ముక్తకంఠంతో రోదించాయి. అంతే గర్భ నిరోధక మాత్రలను అవతల పారేశాను. మాతృత్వం అనేది వ్యక్తి చేతనను ఉన్నతపరచే ఒక మహత్తర అనుభవం"అని రాసింది.

1994లో బ్రిటిష్ ప్రధాని జాన్ మేజర్ 'బ్యాక్ టుబేసిక్స్' అనే నినాదంతో పాత కాలపు కుటుంబ విలువల పునరుద్ధరణకై పిలుపునిచ్చినా, అమెరికన్ రాష్ట్రపతి బిల్ క్లింటన్ "కుటుంబాలను కాపాడండి"అని ఎలుగెత్తి అరుస్తున్నాడన్న సామాజిక సుస్థిరతకు వివాహమే చక్కనిమార్గమని చెప్పడమే కదా.

మనదేశంలో ఆడపిల్లతో పాటే ఆ పిల్ల పెళ్ళిసమస్య కూడాపుడుతుంది. ఆ పిల్లతో పాటే అదీ ఎదుగుతూవస్తుంది. చదువు, వ్యక్తిత్వం, స్వతంత్రంగా బ్రతకటం, వీటన్నిటికంటే కూడా ఆ అమ్మాయి పెళ్ళిగురించి మాత్రమే ఎక్కువగా ఆలోచించేటట్లుగా ఆమెను ప్రభావితం చేసేవి కుటుంబమూ, సమాజమూ. ముప్పైయేళ్ళ మగవాడుపెళ్ళిని ఒకసమస్యగా భావించినపుడు ఆడపిల్ల మాత్రం ఎందుకు దానిగురించి పట్టించుకోవాలి? దీనికి పరిష్కారం తల్లి చేతులలోనే ఉంది. ఆ అమ్మాయి ఒక వ్యక్తిగా వికసించడానికి, ఉన్నతంగా ఎదగడానికి ఏ అంశాలు అవసరమో తల్లి నిర్ణయించి తన బిడ్డను ప్రభావితం చెయ్యగలిగిననాడు స్త్రీజాతికిశాపంగా పరిణమించిన వరకట్న సమస్య దానంతట అదే సర్దుకుంటుంది.

స్త్రీలకు ప్రకృతి సహజమైన అవరోధాలు చాలా ఉన్నాయి. అవి ప్రసవం, ఋతుమతి అవడం. ఇలాంటివి మగవాళ్ళతో సమానంగా మనం మన అస్తిత్వాన్ని నిలబెట్టుకోవడానికి పోరాడుతున్న ఈ సమయంలో ఇటువంటి సమస్యలను అధికంగా విశ్లేషించి చూపడం అనుచితమే అన్పించుకుంటుంది. ప్రకృతిధర్మాలను నిర్వహించే సమయం వచ్చినపుడు కూడాధైర్యంగా స్త్రీతట్టుకోగలిగే మానసిక స్థైర్యాన్ని ఆమెకు సాహిత్యం ద్వారా కల్గించగలగాలి. ఇస్మత్‌చుగ్తాయ్ స్త్రీ ప్రసవాన్ని గురించి, ఉన్నత వర్గాల స్త్రీలలో ఆఅంశం పట్ల నెలకొన్న భయాన్ని గురించీ, ఒక సామాన్య స్త్రీ అదే విషయాన్ని ఎంత తేలికగా తీసుకుంటుందన్న దాన్ని గురించి సునిశిత మైన హాస్యాన్ని మేళవించి వ్రాసి స్త్రీలకు చక్కని స్ఫూర్తినిస్తూ వ్రాసిన కథచదివితే మనం మన ఆరోగ్యాన్ని గురించి మాట్లాడటానికి సిగ్గుపడతాం. వైవాహిక ధర్మాన్ని అతిక్రమించిన భర్తను అతితేలికగా వదిలిపెట్టేస్తుంది కమలాదాస్ గారి 'స్లైట్' కథలో హీరోయిన్. ఎవరి సమస్యల పట్ల వాళ్ళకి అవగాహన ఎక్కువగానే ఉంటుంది. స్వీయానుభవం కాబట్టి, కానీ దానికి పరిష్కార మార్గాలను ఆలోచించి సులభమైన భాషలో అర్థం అయేటట్లుగా స్త్రీల హృదయాలలో సూటిగా నాటేలా చెప్పవలసిన బాధ్యత ఈనాటిరచయిత్రులది, కవయిత్రులది. స్త్రీలకున్న మనోబలం యుగయుగాలది. తక్కువది కాదు. ఆ మానసిక బలంతో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కోగలదు స్త్రీ. అందుకే ఆనాటినుండీ,ఈనాటివరకు స్త్రీలు సహకరించని ఉద్యమం మనదేశంలో లేదు. స్త్రీలోని ఈ శక్తిని ప్రధానంగా బయటకు తీసుకుని రాగలిగే విధంగా కథలూ, కవిత్వాలూ రావాలి. దానికి స్త్రీలే సమర్థులు.

- కోడూరి దుర్గానాగరాజు.

'A'డ్యుకేషన్‌పై... 'అభిమన్యు'ని అపోహ

జనవరి 12వ తేదీనాటి 'మహిళ'లో వచ్చిన సెక్స్ ఎడ్యుకేషన్ కథ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల అపోహలనూ, భయాలనూ పెంచేవిధంగా వుంది.

"ఒక శిశువు ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన వ్యక్తిగా రూపుదిద్దుకోవటానికి మానవ లైంగికత్వానికి సంబంధించిన శారీరక మానసిక సాంఘికఅంశాలు ఎలా పాత్ర వహిస్తాయో చెప్పేదే సెక్స్ ఎడ్యుకేషన్" అని 'ప్రకాష్ కొఠారి' అన్నట్లు చదువుకున్నాం.

విద్యార్థుల మనోభావాలమీద అదుపు ఉండేది ఒక్క ఉపాధ్యాయులకి మాత్రమే. వారేది చెప్తే అదేనిజం అనేనమ్మకం విద్యార్థుల్లో ఉంటుంది. అందుకే నిజాయితీ, నిర్భీతి గల సమరవంతమైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో సెక్స్ ఎడ్యుకేషన్‌పై శిక్షణ ఇప్పించడంవల్ల విద్యార్థులు పరిపూర్ణ వ్యక్తిత్వంగల వ్యక్తులుగా రూపుదిద్దుకుంటారు.

మనం చెప్పకున్నా, నవలు, సినిమాలు, తోటి విద్యార్థులు, ఇంట్లో వ్యక్తుల ప్రవర్తన ద్వారా పిల్లలు సెక్స్‌పై తప్పుడు సమాచారాన్ని పొందుతూనే వుంటారు. అలాకాక పాఠశాలలో వారి వయసుని బట్టి దశల వారీగా, వ్యక్తిగత పరిశుభ్రత, ఎదుటివారితో ప్రవర్తించవలసిన విధానం నేర్పుతారు. ఆపోజిట్ సెక్స్‌తో ప్రవర్తించే తీరు, అనవసరంగా సిగ్గుపడడం కొన్ని కొన్ని సమయాలలోవచ్చే సెక్స్ ఆలోచనలు, సున్నితమైన ప్రకంపనలు, ప్రేమలు, వీటన్నిటికీ గల కారణాలను శాస్త్రీయంగా తమలో కలిగినప్పుడు శాస్త్రపరమైన విజ్ఞానం వల్ల పిల్లలు తమని తాము అదుపులో ఉంచుకోగలుగుతారు. దీనివల్ల వారిపై వారికి విశ్వాసము కలుగుతుంది. మగపిల్లల్లో వెకిలితనం పోయి హుందాతనం చోటుచేసుకుంటుంది. ఆడ, మగ తేడా లేకుండా ఇరువురూ స్నేహంగా మసలగలుగుతారు. అపార్థాలు, అవహేళనలూ సమాజంలో తగ్గుతాయి.

అంతేగానీ సెక్స్ ఎడ్యుకేషన్ అంటే బెడ్‌రూమ్ భాగోతాలూ, వాత్స్యాయన కామసూత్రాలూ కాదని, అపోహతో రచనలు చేసే రచయితలందరూ గ్రహించాలి.

- ఎం. విశ్వభారతి